నేటి దినపత్రిక
17వ వసంతంలోకి...
సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 26 నవంబర్ 2023 పేజీలు 8

## ప్రజల సౌకర్యమే ప్రధానం



### మేయర్ రాయన భాగ్యలక్ష్మి

విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్: నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, శనివారం ఉదయం 46వ డివిజన్ కలరా హాస్పిటల్ ప్రాంతంలో గల జోసెఫ్ వీధి పెద్ద మస్తాన్ వీధి మసీద్ వీధిలో కాలువ గట్ల, మెట్ల మరమ్మతుల 2

## నిషేధిత లాటరీలో 2.5కోట్ల బహుమతి

# వచ్చిందోచ్?




- పంపకాలు పోను కొనుగోలుదారుడికి 1.25 కోట్లు
- సందట్లో సడేమీయ అలాగా నకిలీ టికెట్లు విక్రయిస్తున్న లాటరీ ఏజెంట్లు
- అధికారుల తీరుపై విమర్శిస్తున్న పట్టణ పెద్దలు
- లాటరీ మహమ్మారి నుండి నందిగామను కాపాడాలని కోరుతున్న ప్రజలు

**నందిగామ నవంబర్ 25 మేజర్ న్యూస్ :** పట్టణంలో గత నాలుగు రోజులుగా లాటరీ టికెట్లో పెద్ద మొత్తంలో బహుమతి వచ్చిన సంఘటన కలకలాన్ని రేపుతుంది. అమ్మకందారులు తాము సదరు టికెట్లను తిరిగి పంపించాము అని చెబుతున్నప్పటికీ కచ్చితంగా ప్రైజ్ వచ్చినట్టు సమాచారం. కంచికచర్ల కు చెందిన లాటరీ టికెట్ల బాద్షా ఏజెంట్ నందిగామ పట్టణంలోని పాత బస్టాండ్ కు చెందిన వ్యాపారస్తుడి చేత సదరు నెంబర్ గల టికెట్ను విక్రయించేందుకు ఇచ్చినట్టు తెలియ వచ్చిన విషయం. బహుమతి గెలుచుకున్న టికెట్టును అమ్మ లేకపోయినా పాత బస్టాండ్ వ్యాపారి గాంధీ సెంటర్లో టికెట్లు విక్రయించే వ్యక్తితో సదరు టికెట్ను తిరిగి వాపసు చేస్తున్నట్టుగా తెలపగా అది నేనే తీసుకొని అమ్ముకుంటానని చెప్పినట్టు విశ్వసియనీయ సమాచారం. సదురు టికెట్ను తీసుకున్న గాంధీ సెంటర్ వ్యాపారి వెయ్యి రూపాయలు విలువ గల టికెట్‌ను అమ్మకం చేయక తన వద్ద ఉంచుకున్నట్టు తెలిసింది. సాయంత్రం నాలుగు గంటలకి సదరు టికెట్ కి బహుమతి వచ్చిన విషయం తెలియగానే అప్పటికప్పుడు వ్యూహరచన చేసి రిటన్ ఇచ్చినట్టుగా కథను అల్లడంలో కంచికచర్ల బాదుషా చురుకుగా వ్యవహరించారని స్థానిక టికెట్లు ఏజెంట్లు ద్వారా తెలిసిన నిజం. ఇక ఆపై అధికారులు రంగ ప్రవేశం చేసి పూర్తిస్థాయిలో కథను ముగించినట్టు పట్టణ లాటరీ కొనుగోలుదారులు గుసగుసలాడుకుంటున్నారు. ఇంతకీ సదరు బహుమతి విలువ మొత్తం రెండున్నర కోట్లు కావటంతో ఇటు లాటరీ కొనుగోలుదారులలోను,అటు అమ్మకం దారులలోను ఉత్సుకత చోటుచేసుకుంది. మొత్తం బహుమతి విలువ రెండున్నర కోట్లు కాగా టిక్కెట్టు అమ్మ లేక తిరిగి ఇచ్చిన పాత బస్టాండ్ వ్యాపారికి (కంపెనీకి తిరిగి ఇచ్చినట్టుగా అధికారుల వద్ద చెప్పాలని

2లో



## 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా చేయాలని లక్ష్యం

- వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని కాజ గ్రామంలో ప్రారంభించిన జిల్లా కలెక్టర్
- పలు కేంద్ర పథకాల గురించిన అవగాహనకై స్టాల్స్ ఏర్పాటు

వివరాలు 7లో...

### లింగ వివక్ష మహిళాభివృద్ధికి

# ఆటంకం



- చట్టాల అమలుతో పాటు సమాజంలో కూడా మార్పు రావాలి...
- మహిళలపై హింసను అరికట్టడం అందరి బాధ్యత
- మహిళలను గౌరవించి నాగరిక సమాజంలో భాగస్వామ్యులౌదాం..
- జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు

వివరాలు 2లో



### నిజాయితీగా నిష్పక్షపాతంగా

# జగనన్న పాలన

### విప్లవాత్మకమైన ఆదర్శ సంక్షేమ పాలన ప్రభుత్వం అందిస్తుంది : మంత్రి జోగి రమేష్

**పెడన,మేజర్ న్యూస్ :** దేశంలో ఎక్కడా లేనివిధంగా జగనన్న ప్రభుత్వం విప్లవాత్మకమైన ఆదర్శ సంక్షేమ పాలన నిజాయితీగా నిష్పక్షపాతంగా అందిస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. ఈ మేరకు గడప గడపకు మన ప్రభుత్వం 2

(మొదటిపేజీ తరువాయి)

## నిషేధిత లాటరీలో 2.5కోట్ల బహుమతి వచ్చిందోచ్?







ఒప్పందంతో) పది లక్షలు, టికెట్ల ఏజెంట్ అయిన కంచికచర్ల వ్యాపారికి పది లక్షలు, అధికారులకు ముప్పై లక్షలు, సదరు లాటరీ టికెట్ల అమ్మకం జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వ కటింగులు పోను టికెట్టు కొనుగోలు చేసిన గాంధీ సెంటర్ వ్యక్తికి కోటి ఇరవైఐదు లక్షల రూపాయలు అందినట్టుగా లాటరి మాఫియా గుస గుసలాడుకుంటున్నరు. ఇంత పకడ్బందీగా పంపకాలు జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరు పై పట్టణ ప్రజలు విమర్శలకు దిగుతున్నారు. బహుమతిని గెలుచుకున్న గాంధీ సెంటర్ వ్యక్తి, అమ్మిన పాత బస్టాండ్ వ్యాపారి,ఏజెంట్గా వ్యవహరించిన కంచికచర్ల బాదుషా తమను తాము ఎలా కాపాడుకోవాలని మదనపడుతుండగా సందట్లో సడే మీయలాగా ఇతర లాటరీ టికెట్లు ఏజెంట్లు నందిగామ ప్రాంత వాసికి పెద్ద మొత్తం లో బహుమతి వచ్చినట్టు ప్రచారం చేసుకుని ఒరిజినల్ టికెట్లతో పాటు డూప్లికేట్ టికెట్లను కలిపి విక్రయిస్తున్నారని భోగట్ట. అత్యాశకు పోయిన మధ్యతరగతి ప్రజలు టికెట్లు కొనుగోలు చేసి తమ జీవనాన్ని సర్వనాశనం చేసుకుంటున్నారని పట్టణ పెద్దలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు లారీ టికెట్ల మహమ్మారిపై దృష్టిని సారించి నందిగామ మధ్యతరగతి ప్రజల జీవనాన్ని కాపాడవలసిందిగా పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## నిజాయితీగా నిష్పక్షపాతంగా జగనన్న పాలన



కార్యక్రమం పెడన నియోజకవర్గంలో బంటుమిల్లి మండలంలో చోరంపూడి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగన్మోహన రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందాయ లేవా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు వివిధ సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధి వివరాలతో కూడిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంతకం చేసిన కరపత్రాలను ఈ సందర్భంగా వారికి అందజేశారు. జగనన్న ప్రభుత్వం అధికారంలో ఉండడం వలన మీకు ఇన్నిన్ని ప్రయోజనాలు చేకూరడం జరుగుతుందని చెప్పారు. అలానే బంటుమిల్లి మండలంలోని చోరంపూడి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని వివరించారు.సాధారణంగా నాలుగేళ్ల 8 నెలల పరిపాలన పూర్తయిన తర్వాత ప్రజల్లోకి నాయకులు వెళితే గ్రామాల్లో అనేక లోటు పాట్లు, సమస్యలు చెబుతారని, కానీ అలాంటి పరిస్థితి లేకుండా ఏ గడపకు వెళ్లినా ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తుందని, పార్టీలకతీతంగా అందరికీ సంక్షేమ ఫలాలు అందజేశామని అర్హత ఒకటే ప్రామాణికంగా అందజేసేమనే తృప్తి తమకు లభిస్తుందన్నారు అందుకే తాను నేరుగా స్వేచ్ఛగా, స్వాతంత్ర్యంగా ప్రజల్లోకి వెళుతున్నానన్నారు. గ్రామాలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను మారుమూల ప్రాంతాల్లో సైతం ఏర్పాటు చేసినట్లు మంత్రి జోగి రమేష్ చెప్పారు. అదేవిధంగా ఇల్లు లేని పేదలకు ఇల్లు మంజూరు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన ఇళ్లకు కూడా పొజిషన్ సర్టిఫికెట్లు అందిస్తున్నామని, ఇంటి నిర్మాణానికి కూడా త్వరితగతిన అనుమతులు మంజూరు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికీ ఎవరైనా అర్హత కలిగిన ప్రజలకు సాంకేతిక కారణాలతో ఏదైనా సంక్షేమ పథకాలు అందకపోతే, ఆ లోపాన్ని సరిదిద్ది వారికి ఆయా పథకాలను అందించడమే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో చోరంపూడి గ్రామ సర్పంచ్ రేవు నాగలక్ష్మి గోపాలకృష్ణ, బంటుమిల్లి ఎంపీపీ వెలివల చిన్నబాబు, ఎంపీటీసీ తిరుమలశెట్టి లక్ష్మి, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమాని శ్రీనివాసరావు, పార్టీ మండల కన్వీనర్ సుజ్ఞానం మహేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ పాలడుగు బాబురావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దాల సురేష్,స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యమే ప్రధానం





(మొదటిపేజీ తరువాయి)

భూమిపూజ చేశారు. 40 లక్షల వ్యయంతో 46వ డివిజన్లో చేస్తున్న మరమ్మతు పనుల భూమిపూజ చేసిన మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గల ప్రజలు ఇబ్బంది పడకుండా అసౌకర్యా నికి గురవకుండా ఉండాలని ఉద్దేశంతో జోసెఫ్ విధి, పెద్ద మస్తాన్ వీధి, మసీదు వీధిలో గల రోడ్లను, మెట్లను, కాలవగట్ల మరమత్తు పనులను త్వర గా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల క్షేమాన్ని కోరుకుంటుంది కాబట్టి ఎప్పుడూ అభివృద్ధి పనులున్నా ఎటువంటి ఆటంకం లేకుండా నిధుల కొరత లేకుండా అభివృద్ధి పథంలో పయనుస్తుందని. ఎల్లప్పుడు ప్రజల శ్రేయస్సు కోరుకునే మనిషి కాబట్టి ప్రజల తరపున ఆలోచిస్తారు కాబ్బటి, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహ న్ రెడ్డి ప్రజలకు ఎటువంటి అవసరాలు ఉన్న వెంటనే వెనకాడకుండా తన సహాయం అందిస్తారని, అందుకే ఇటువంటి అభివృద్ధి పనులు చేపట్టగలుగు తున్నాం అని అన్నారు. భవిష్యత్తులో కూడా మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విజయవాడ నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.

# లింగ వివక్ష మహిళాభివృద్ధికి ఆటంకం






**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** లింగ వివక్ష మహిళాభివృద్ధికి ఆటంకమని, చట్టాలను అమలు చేయడం ఎంత ముఖ్యమో సమాజంలో మార్పు రావడం కూడా అంతే ముఖ్యమని స్త్రీలపట్ల జరుగుతున్న హింసను నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులై లింగ వివక్షను సమర్ధవంతంగా ఎదుర్కోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు పిలుపునిచ్చారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో జెండర్ ఆధారిత హింసకు" వ్యతిరేకంగా శనివారం గొల్లపూడి సచివాలయం నుండి మహిళలతో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ, పురుషుల మధ్య వివక్షత లేని వాడు నాగరికతతో కూడిన ఉత్తమ సమాజం ఏర్పడుతుందన్నారు. లింగ వివక్షత లేని సమాజం ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులైదామని ప్రతినబూనాలన్నారు. లింగ వివక్షత సమాజం మహిళాభివృద్ధి ఆటంకం అవుతుందన్నారు. అన్ని రంగాలలోనూ పురుషులతో సమానంగా మహిళలు కూడా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. చట్టపరంగా, రాజ్యాంగబద్ధంగా అందరికీ సమాన హక్కులు ఉన్నాయని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న లైంగిక, శారీరక, మానసిక హింసకు వ్యతిరేకంగా బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరూ స్పందించాలన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో లింగ వివక్షత అనేది ఉండదన్నారు. మహిళలపై హింసను, లింగ వివక్షతను నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన చట్టాల ద్వారా నియంత్రిస్తోందని తెలిపారు. కేవలం చట్టాల ద్వారా మాత్రమే కాకుండా సమాజంలో కూడా మార్పు వచ్చేలా నిరంతరం అవగాహన సదస్సులు నిర్వహిస్తోందని చెప్పారు. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల స్థాయి వరకు సదస్సులు నిర్వహించి చైతన్యవంతులను చేయడం వలన కొంత వరకు సత్ఫలితాలు రావడం జరిగిందన్నారు. ఇప్పటికీ కొన్ని గ్రామీణ ప్రాంతాలలో బాల్య వివాహాలు జరుగుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని వీటిని నిరోధించేందుకు సమాఖ్య సభ్యులు నిరంతరం ఆయా గ్రామాలలోని మహిళల స్థితిగతులను పర్యవేక్షించాలన్నారు. ముఖ్యంగా బాలికలలో అక్షరాస్యత శాతం పెంచడం ద్వారా స్త్రీ పురుషుల మధ్య సమానత్వం సాధించడం సులభతరం అవుతుంద న్నారు. ప్రతి ఒక్కరికి జన్మనిచ్చే దేవతైన స్త్రీని పూజించబడినప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని పురాణాలు సైతం నిర్వచించాయన్నారు. ఒక దేశ అభివృద్ధిని గణించాలంటే ఆ దేశంలో స్త్రీలకు ఉన్న హక్కులను గుర్తించి అందుకు అనుగుణంగా చట్టాలు అమలు అవుతున్నాయో లేదో పరిశీలిస్తే చాలని ఎంతోమంది తత్వవేత్తలు సైతం శతాబ్దాల క్రితమే చెప్పారన్నారు. ప్రాచీన కాలంలో స్త్రీ పురుషులిద్దరికి సమానమైన హక్కులు ఉండేవన్నారు. ఆనాటి రాచరిక వ్యవస్థలో సైతం మహిళలు యుద్ధాలలో పాల్గొనేవారని వివరించారు. మనం ఇప్పుడు చెప్పుకుంటున్న నాగరిక సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు తమ హక్కులను వినియోగించుకునేందుకు ఆటంకాలు కల్పించే వారందరూ సమాజానికి చీడపురుగులన్నారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటోందన్నారు. లింగ వివక్షత నివారణ మహిళాభివృద్ధి కొరకు మహిళా శిశు సంక్షేమ శాఖ సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. రాజకీయ, క్రీడా, విద్యా రంగాలలో మన దేశ మహిళలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నారన్నారు. ఒక మహిళ గర్భం ధరించగానే పుట్టబోయే శిశువు ఆడ, మగ అని తెలుసుకునే వైద్య విజ్ఞానం అభివృద్ధి చేసిన శాస్త్రవేత్తలలో కూడా మహిళలు ఉ న్నారన్నారు. లింగ వివక్షత నిర్మూలన కోసం సమాజంలో అందరం కలిసి పని చేయాలన్నారు. అప్పుడే అనాగరిక లక్షణాన్ని సమాజం నుంచి పారద్రోలగలమన్నారు. తొలుత కూతురు కొడుకు అనే తారతమ్యం లేకుండా విద్య, అభివృద్ధిలో సమాన అవకాశలు కల్పిస్తామని, బాల్య, బలవంతపు వివహాలు, గృహ హింసను వ్యతిరేకిస్తామని, సమస్యలను పరిష్కరించుకునేందుకు ఎంతటి వారినైనా వదిలిపెట్టమని చట్టాలను వినియోగించుకునేలా శాంతి సంఘీభావ సందేశాలను వ్యాప్తి చేస్తామని మహిళాల చేత అనంతరం స్త్రీలకు తగిన గౌరవం ఇస్తామని వారి హక్కుల కోసం నిలబడతామని మహిళలపై హింస సామాజిక భాధ్యత స్వీకరిస్తామని మహిళాలు హక్కులను వియోగించుకునేలా కృషి చేసి సురక్షితమైన వాతావరణం కల్పిస్తామని హింసకు వ్యతిరేకంగా చేపట్టే కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతామని పురుషుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి కె.శ్రీనివాసరావు, డ్వామా పిడి జె. సునీత, ఐసిడిఎస్ పిడి జి. ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారిణి యస్ నాగమణెమ్మ, రూరల్ మండల యంపిడివో భార్గవి, జిల్లా సమైఖ్య అధ్యక్షురాలు కె. సీత, కార్యదర్శి కె. రాణి, ఐసిడిఎస్ సిడిపివోలు జి. మంగమ్మ. కె. నాగమణి, జిల్లా సమైఖ్యసభ్యులు, స్వయం సహాయక బృందాల మహిళలు, పాల్గొన్నారు.



# వైద్యం, విద్య, పేదరిక నిర్మూలనకు పెద్దపీట



**జి కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీ వైద్యం, విద్య, పేదరిక నిర్మూలనకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలన కొనసాగిస్తున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీలో 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రం భవనాన్ని వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి కృష్ణబాబుతో కలిసి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ శనివారం ఉదయం ప్రారంభించారు. ఆరోగ్య కేంద్రంలో కల్పించిన వసతులను, వైద్య ఆరోగ్య సేవలను, ఉచితంగా అందజేసే మందులను పరిశీలించారు.ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కార్మికులు, కష్టజీవులు ఎక్కువగా నివసించే కొండపల్లి ప్రాంతంలో రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలు నిర్మించినట్లు వెల్లడించారు. మైలవరం నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్న ఎం.టి కృష్ణబాబుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మైలవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి, కందులపాడు నుంచి నాగులూరు వరకు బీటీ రహదారి విస్తరణకు నిధులు మంజూరు చేశారన్నారు. వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు.ఇది పేదల ప్రభుత్వం అన్నారు. సీఎం జగనన్న నాయకత్వంలో వైద్యఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. వైఎస్సార్ అర్బన్ ఆరోగ్యకేంద్రాలతో ప్రతి ఇంటికీ కిలోమీటరున్నర దూరంలో వైద్యంతోపాటు, స్పెషాలిటీ వైద్యసేవలు, గర్భిణులకు ప్రత్యేక వైద్యసేవలు, ఇన్‌పేషెంట్ విభాగమూ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జగనన్న ఆరోగ్య సురక్షతో పేదల ఆరోగ్యం గురించి ముందస్తుగా జాగ్రత్తలు చేపట్టినట్లు వెల్లడించారు. వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా కార్పోరేట్ వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందిస్తున్నట్లు వెల్లడించారు. కొండపల్లిలో 3500 మందికి పైగా పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చామన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా సీఎం జగనన్న నవరత్నాలు అమలు చేస్తున్నారన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా రెండు కళ్ళుగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం.టి కృష్ణబాబు మాట్లాడుతూవైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్ర భవనం ప్రారంభోత్సవానికి తనను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ఆహ్వానించడం సంతోషకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 370 కోట్ల రూపాయలతో 542 హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రివెంటివ్ హెల్త్ కేర్ పై సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. స్పెషాలిటీ వైద్య సేవలతో పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు సత్వరమే అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సార్వత్రిక ఎన్నికల స్పెషల్ రివిజన్ వర్క్

**నందిగామ, నవంబర్ 25, మేజర్ న్యూస్:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ డా.జయరాం ఆద్వర్యంలో రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబందించి బియల్ ఒ.లతో స్పెషల్ రివిజన్ ఎలక్షన్ వర్క్ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. బియల్ఓలకు తగు సూచనలు ఇస్తూ ఎలక్షన్ వర్కు వేగవంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ ఫణి శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## గాళ్ల వారి వివాహ మహోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం మండలం చంద్రగూడెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు గాళ్ళ సాంబశివరావు కుమార్తె గాయత్రి, గోపాలకృష్ణల వివాహ మహోత్సవం శుక్రవారం మైలవరంలోని వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన కళ్యాణమండపం లో శుక్రవారం రాత్రి జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి హాజరైన మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గనూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్లూరి వారి కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం పట్టణానికి చెందిన చిట్లూరి వారి కళ్యాణ వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. చిట్లూరి రాధాకృష్ణ-సుజాతకుమార్తె అశ్విని-ఆశ్రేష్ ల శుక్రవారం రాత్రి మైలవరంలోని సీఎంఆర్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ వివాహ వేడుకకు హాజరైన మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులకు అభినందనలు



**నందిగామ, నవంబర్ 25, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన పార్స్ అధ్యక్షులు యారగొర్ల రామారావు బుల్లెట్ రికవరీ చేయడంతో పోలీసులకు అభినందనలు తెలిపారు. శనివారం రామారావు మిత్రబృందం గవర్నమెంట్ ప్రెస్ ఎన్ శరత్ చంద్, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సోమయ్య తదితరులు సిఐ సతీష్, ఎస్సై పండు దొర, పోలీస్ సిబ్బందిని అభినందించారు. దొంగిలింపబడ్డ తన బులెట్ చేతికి రావడంతో సంతోషంగా ఉందని రామారావు తెలిపారు.

# మేఘా గ్యాస్ ఆవరణలో 3వ స్థాయి ఎల్పిజి గ్యాస్ మాక్ డ్రిల్




**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధి నున్న గ్రామ శివారులో గల మెగా ఎల్పిజి గ్యాస్ బొంకు ప్రధాన కార్యాలయం, ఆగిరిపల్లి మండల పరిధి చొప్పరమట్ల గ్రామ శివారులో గల సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్(మేఘా గ్యాస్) ప్రాజెక్ట్ ఆవరణలో మేఘ గ్యాస్ వాహనం ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవలసిన భద్రత, ఆఫ్ సైట్ 3వ స్థాయి ఎల్పిజి మాక్ డ్రిల్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేఘా గ్యాస్ ఇంఛార్జి సిహెచ్ రవికిరణ్ మాట్లాడుతూ గ్యాస్ లీకైనప్పుడు ఆందోళనతో కాకుండా, అప్రమతంగా వ్యవహారించడం వల్ల,ప్రాణం, ఆస్తి నష్టాలను పరిష్కరించవచ్చునని అన్నారు. ఇటువంటి కార్యక్రమములు నిర్వహించడం వలన, ప్రజలపై అవగాహన పెరిగి, నష్టాలను నివారించవచ్చునని ఈ కార్యక్రమం పాల్గొన్న ప్రముఖులు, అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా,రెబ్బ అంబేద్కర్, ఆగిరిపల్లి ఎస్సై నంబూరు చంటిబాబు, విశ్వనాథ్- ఫైర్ ఆఫీసర్ నూజివీడు,చారు ప్రదీష్- మేనేజర్ (గెయిల్), అహ్మద్- ఫైర్ ఆఫీసర్ గన్నవరం, చొప్పరమెట్ల గ్రామ సర్పంచ్ కూరాకులసాంబశివరావు, మెగా గ్యాస్ ఏజయం జి రాజా కుమార్, ఆగిరిపల్లి ప్రభుత్వ వైద్యాధికారి డా, జె జగన్ మోహన్ దాస్, మేఘా గ్యాస్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాటు కోళ్లను బలి తీసుకున్న గుర్తు తెలియని వ్యక్తులు





**చందర్లపాడు మేజర్ న్యూస్ :** చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామంలో నాటు కోళ్లను పెంచుకుంటున్న కొంత మంది రైతులపైకోళ్లను కక్ష పూరితంగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కావాలని కోళ్లకు మేతలో గుళికలు పె ట్టడంతో అవి తిని అక్కడిక క్కడే కోళ్లు మృతి చెందాయి. కష్టపడి పెంచిన కోళ్లను చంపడంతో అవి చూసి కన్నీరు మున్నేరు పెట్టుకున్న కోళ్ల రైతు. చనిపోయిన కోళ్ల ఖరీదు సుమారు లక్ష రూపాయల దాకా ఉంటాయని కోళ్ల పెంపకం దారుడు ఇలాంటి సంఘటనకు పాల్పడిన వారిపై ఎంక్వైరీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటన మరొకసారి జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని నష్టపోయిన రైతుకు న్యాయం జరిగేలా చూడాలని ఆవేదన చెందుతున్నారు.

## నేడే కోటి దీపోత్సవం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఆదివారం సాయంత్రం దివిసీమ కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా వీరాజిల్లుతున్న గ్రామదేవత లంకమ్మ అమ్మవారి ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని కోటి దిపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అన్నపరెడ్డి రామదాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దీపోత్సవ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దీపోత్సవాన్ని తిలకించి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించి విజయవంతం చేయాలని కోరారు.

## డిసెంబర్ 9న మృత్యుంజయ హోమం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి వారి దేవస్థానంలో మృత్యుంజయ హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సింహాద్రి రామనాథన్ బాబు ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజరాజేశ్వరి సహిత రాజశేఖరస్వామి వారి దేవస్థానం (శివాలయం)లో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని కార్తీక బహుళ ద్వదశి డిసెంబర్ 9వ తేది శనివారం స్వామి వారికి విశేషంగా రుద్రహోమం, మృత్యుంజయ హోమం, లక్ష్మీగణపతి హోమం, నవగ్రహ హోమాలు ఆలయ అర్చకులు ఘంటశాల పవన్ కుమార్ శర్మ ఆద్వర్యంలో నిర్వహిస్తున్నట్లు భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీసులు పొందాలన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భముగా ప్రత్యేక బస్సు సౌకర్యం

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కార్తీక పౌర్ణమి సందర్భముగా కోనేరు సెంటర్, మచిలీపట్నం బస్సు స్టేషన్ నుండి ఆదివారం ఉదయం 5.00 గం నుండి 27.11.2023 సాయంత్రం వరకు మంగినపూడి బీచ్ కు బస్సు లు నడపబడుచున్నవని ఛార్జి కేవలం: రూ.20/-మాత్రమే అని మచిలీపట్నం డిపో మేనేజర్ టి. పెద్దిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఈ ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని వినియోగించుకొన కోరుచున్నాము అని తెలియజేశారు.

## పట్టణంలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్



**నందిగామ, నవంబర్ 25, మేజర్ న్యూస్:** పట్టణములో 13 వార్డులో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం పర్యటించారు.ప్రధాన రక్షిత మంచినీటి కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. రక్షిత మంచినీటి కేంద్రం వద్ద క్లోరిన్ టెస్ట్ చేయించారు. మంచినీరు రాని ప్రాంతాలలో ట్యాంకర్ ద్వారా మంచినీటిని సరఫరా చేయాలని తెలిపారు. అనంతరం గురుకుల హాస్టల్ పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. హానికరమైన దోమల సంతాన ఉత్పత్తిని అడ్డుకునేలా డ్రెయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రము చేయించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వార్డులో జరుగుచున్న డే ఫాగింగ్ ను, కాల్వలలో దోమల మందు పిచికారి చేయించారు. ఈ కార్యక్రమములో వార్డు ఇంచార్జ్ గద్దె రమేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దస్తావేజులు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం, నందిగామ పట్టణం రామలింగేశ్వర నగర్ కాపురస్తులు పావులూరి శివరాం ప్రసాద్ తండ్రి ప్రకాశరావు సంబంధించిన లింకు దస్తావేజులు పోయినవి దస్తావేజు నెంబర్: 2298/2018 & 5010/2018 నెంబర్ గల దస్తావేజులు 4/10/2023వ తేదీన జిరాక్స్ నిమిత్తం నందిగామ విజయ టాకీస్ సెంటర్‌కు బైక్ పై వస్తుండగా మార్గ మధ్య లో పోయినవి. సదరు దస్తావేజులు దొరికిన వారు 9393933633 సెల్‌కు ఫోన్‌చేసి అందజేయగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

## రాయపూడిని నల్లమ్మ మామ్మ పరామర్శ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావును సమస్యలపై పోరాటం చేసే లంకమ్మమాన్యంకు చెందిన నల్లమామ్మ శనివారం పరామర్శించింది. 90 సంవత్సరాల వయస్సులో కూడా నల్లమ్మ మామ్మ 7 వ వార్డులోని రాయపూడి వేణుగోపాలరావు ఇంటికి వెళ్ళి ఆరోగ్య విషయాలను తెలుసుకుని ఓదార్చింది. ఆమె ఓదార్పుకు రాయ పూడి కళ్ళ వెంబడి నీళ్ళు పెట్టుకుంటూ సమస్యలపై నీ పోరాటమే మాకు ఆదర్శం అని, కరోన సమయంలో ఒంటరిగా కరోనాతో పోరాడి మన అందరి మధ్యలో నవ్వుతూ తిరుగుతూ తన ఇంటి ముందు రోడ్డు కోసం పోరాటం చేసి విజయం సాధించిందని ప్రభుత్వం వెంటనే స్పందించి రహదారి నిర్మాణం చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. నేను ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకుని ఈ వయస్సులో నడుచుకుంటూ నా కోసం పండ్లు తీసుకుని వచ్చి ఆప్యాయతగా దగ్గరకు తీసుకుని అయ్యా ఆరోగ్యం బాగుందా అని అడిగి ఓదార్చుతుంటే ఆమె ఆప్యాయత ముందు నాకు కన్నీళ్ళు ఆగలేదు. ఈమె లంకమ్మ మాన్యంలో ఎన్నో సమస్యలు కోసం పోరాటం చేసింది. ఈ రోజు నా దగ్గరికి వచ్చి నా ఆరోగ్య విషయంలో మనోనిబ్బరం కలిగించిన నల్లమ్మ మామ్మకు నా శిరస్సు వంచి పాదాభి వందనం చేసి అభినందించారు.

## 20వ వారం కొనసాగిన అన్నదానం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** డొక్కా సీతమ్మ స్ఫూర్తితో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గరికిపాటి రామ్, వివేక్, మిత్రబృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదానం శనివారం 20వ వారం కొనసాగింది. వంతెన సెంటర్‌లోని కోనసీమ కోడి కూర కొబ్బరి అన్నం ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో జరుగు జాన్సీరాణి జ్ఞాపకార్థం వారి తండ్రి ముక్తేశ్వరరావు 200 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి సభ్యులు బొప్పన బాబు, తోట ఆంజనేయులు పలువురు జనసైనికులు సహకరించి సేవలందించారు. సేవలందించిన ప్రతి ఒక్కరికి గరికిపాటి రామ్ అభినందనలు తెలియచేశారు.

## ఎమ్మెల్సీ సమక్షంలో సత్యనారాయణ జన్మదిన వేడుకలు



**నందిగామ, నవంబర్ 25, మేజర్ న్యూస్:** పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ వ్యక్తిగత కార్యదర్శి వెలగా సత్యనారాయణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ రావు కేక్ కటింగ్ నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవ ర్యాలీ




**నందిగామ, నంబర్ 25, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగం దినోత్సవం, యాంటీ డౌరీ డే పురస్కరించుకొని శనివారం నందిగామ 16వ అదనపు జిల్లా కోర్టు ప్రాంగణం నుండి గాంధీ సెంటర్ వరకు న్యాయమూర్తులు ఆధ్వర్యంలో న్యాయవాదులతో కలిసి ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు నందిగామ జిల్లా కోర్టు 16వ అదనపు న్యాయమూర్తి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలని రాజ్యాంగం విలువలు హక్కులు తెలుసుకోవాలని తెలిపారు. అవగాహన ర్యాలీలో సీనియర్ సివిల్ జడ్జి వి లక్ష్మి రాజ్యం అదనపు జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి మల్లికార్జునరావు ఉపాధ్యక్షులు బొబ్బిలిపాడు భాస్కర్ రావు ఏజీపీ మట్ట ప్రసాద్, దర్శి అర్జున్ ఏపీపీ ఈ రంగారావు లీగల్ ఎయిడ్ షేక్.ఆజాద్ న్యాయవాదులు బొందలపాటి రామకృష్ణ మన్నెం నారాయణరావు షేక్ దాదా హుస్సేన్ కొమ్మినేని మౌళేశ్వరరావు యర్రంరెడ్డి బాబురావు టీవీ.శర్మ షేక్ కరిముల్ల ఎక్కిరాల హనుమంతరావు, అద్దంకి మణిబాబు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ పాలనలో గ్రామాల్లో విస్తృతంగా అభివృద్ధి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో విస్తృతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.జి.కొండూరు మండలం లోని కవులూరులో 33/11 కెవి విద్యుత్తు ఉపకేంద్రాన్ని, రూ.40 లక్షలతో నిర్మించిన కవులూరు సచివాలయం -2 భవనాన్ని, రూ.30 లక్షలతో నిర్మించిన కొండపల్లికి సిమెంటు రోడ్డును, గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో రూ.40 లక్షల రహదారిని బోర్లు, రహదారులను ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ శుక్రవారం రాత్రి ప్రారంభించారు. రూ.60 లక్షలతో సి.సి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ముందుగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుకి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. జై జగన్ జై వసంత అనే నినాదాలతో గ్రామంలో నినదిస్తూ, భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం అనంతరం మొక్కలను నాటారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో అభివృద్ధి పనులు కూడా వేగంగా జరుగుతున్నట్లు వెల్లడించారు. కవులూరు గ్రామ స్థానిక నాయకత్వం ఇతర గ్రామాలకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. గత ప్రభుత్వం 600లకు పైగా హామీలు ఇచ్చి అమలు చేయకుండా మోసం చేసిందని అన్నారు. కానీ సీఎం జగనన్న ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారని అన్నారు. మైలవరం నియోజకవర్గంలో 20 వేలకు పైగా ఇళ్లస్థలాలు ఇచ్చామన్నారు.

గత శాసనసభ్యుడు, ఇక్కడ మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఒక్కరికైనా ఇళ్లస్థలం ఇచ్చాడా అని ప్రశ్నించారు. పేద ప్రజలే సంక్షేమమే లక్ష్యంగా నా ఎస్టీ, నా ఎస్సీ, నా బీసీలు నా మైనార్టీలు అంటూ సీఎం జగనన్న ఎన్ని విపత్తులు ఎదురైనా ఇచ్చిన మాట కట్టుబడి సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. 2024 ఎన్నికల్లో సీఎం జగనన్నకు అందరూ అండగా ఉందామని పిలుపునిచ్చారు. వచ్చే మాసంలో మైలవరం నియోజకవర్గంలో సామాజిక సాధికార బస్సుయాత్రను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దీన్నికూడా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కవులూరు నాయకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాసా అంతరిక్ష కేంద్ర ప్రాజెక్టు కిట్స్ బహూకరణ



**నందిగామ, నవంబర్ 25, మేజర్ న్యూస్ :** శ్రీ చైతన్య నందిగామ శాఖలో నేషనల్ ఏరోనాటిక్స్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ వారు నిర్వహించే నాసా ప్రాజెక్ట్ కిట్స్ బహుమతి ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ గుప్తా ప్రదీప్ మాట్లాడుతూ యునైటెడ్ స్టేట్స్ ఫెడరల్ ప్రభుత్వం వారు నిర్వహించే ఏరోనాటిక్స్ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే పరిశోధనలో విద్యార్థులకు మంచి అవకాశాన్ని కల్పిస్తూ వారిలోని శాస్త్రజ్ఞానాన్ని వెలికి తీయడం కోసం విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రాజెక్ట్ ని ఎంపిక చేసి కిట్స్ బహూకరించి వారిలోని విజ్ఞానాన్ని వెలికి తీస్తున్నారన్నారు. నందిగామ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనీష్ విద్యార్థులకు నాసా ప్రాజెక్ట్ చేయుటకు కావలసినటువంటి వస్తువులు అందజేసి విద్యార్థులకు వారి శుభాకాంక్షలు తెలియజేశారు. సబ్ ఇన్స్పెక్టర్ పండు దొర మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిలో ఒక శాస్త్రవేత్త దాగి ఉన్నాడని ఆ జ్ఞానాన్ని వెలికి తీసేవే ఇటువంటి ప్రాజెక్ట్ అని వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సి బ్యాచ్ ఇంచార్జ్ రామాంజనేయులు, నాసా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజేష్, డీన్ రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ వరుణ్ పాల్గొన్నారు.

# లింగ వివక్షను సమూలంగా నిర్మూలించాలి





**కంచికచర్ల నవంబరు 25 మేజర్ న్యూస్ :** సమాజంలో అక్కడక్కడా కనిపిస్తున్న లింగ వివక్షను సమూలంగా నిర్మూలించాలని డి పి ఎం శోభన్ బాబు,డిపిఎం లైవ్ లీ హుడ్స్ శోభారాణి ఏపియం భాస్కరరావు పేర్కొన్నారు. లింగ వివక్ష నివారణ మాసోత్సవాలను శనివారం కంచికచర్ల మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు మహిళల చేత ప్రతిజ్ఞ చేయించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగవివక్షతపై గ్రామా ల్లో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. మహిళలకు చట్టాలపై అవగాహన అవసరమని అన్నారు. గృహహింస, వరకట్న వేధింపులు, బాలికల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీలు చేత జెండర్ ప్రతిజ్ఞ చేయించారు కూతురైనా, కొడుకు అయినా ఇద్దరికీ పుట్టిన రోజు వేడుకలు జరిపిస్తామని, మేము కూతురు, కొడుకు అనే తారతమ్యం చూపము. సమాన విద్య, ఎదుగుదల కోసం కూతురు, కొడుకు ఇద్దరికీ సమాన అవకాశం కల్పిస్తామని బాల్య, బలవంతపు వివాహాలు వ్యతిరేకిస్తాము. గృహ హింసను మేము కలిసి వ్యతిరేకిస్తమని, మేము మా కొడుకులకు కూడా మహిళలు, బాలికలను గౌరవించే విధానాన్ని నేర్పుతాము. మహిళలపై జరిగే ఏ రకమైన హింసనైనా మేము వ్యతిరేకిస్తాము, సమస్యలనుండి బయటపడిన వారికి న్యాయం చేయడానికి ఎటువంటి వారినైనా వదిలిపెట్టము. సమస్యలనుండి బయటపడిన ప్రతి ఒక్కరినీ గౌరవంగా రక్షిస్తాం, ఆమె కథనాన్ని గోప్యంగా ఉంచుతాము.

మేము ఎప్పటికీ చట్టాన్ని మా చేతుల్లోకి తీసుకోము, ప్రతి ఇంటికి, గ్రామానికి శాంతి, సంఘీభావ సందేశాన్ని వ్యాప్తి చేస్తాము. కూతుళు ,, కొడుకులకు సమాన ఆస్తి హక్కులు కల్పిస్తాం. రాజ్యాంగం ద్వారా అందించబడిన మానవ హక్కులు, ప్రాథమిక హక్కులు, విధులపై మేము అవగాహన కల్పిస్తాము. బలహీనులు, నిరుపేద లకు అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కంచర్ల పద్మావతి,చేయూత మహిళా మార్ట్ అధ్యక్షురాలు ముత్యల రోజరమణి, సెక్రెటరీ పుల్లమ్మ, సిసి లు యశోద నరసింహారావు, రమణ, స్రవంతి,ఎఫ్ పి ఒ సిసి అంజని, అకౌంటెంట్ వరలక్ష్మీ ఆపరేటర్ నవీన్,వివోలు బుక్ కీపర్ లు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలకు భారత రాజ్యాంగం తల్లి వంటిది

## కృష్ణాజిల్లా మొదటి అదనపు జిల్లా చిన్నంశెట్టి రాజు




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రపంచ దేశాల్లో అన్ని రాజ్యాంగాలకన్నా భారత దేశ రాజ్యాంగం కి ఎంతో గుర్తింపు వుందని కృష్ణా జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి చిన్నం శెట్టి రాజు అన్నారు. కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్ట్ ప్రాంగణంలో న్యాయమూర్తులు న్యాయవాదులు న్యాయశాఖ సిబ్బంది కక్షిదారులతో ఏర్పాటు చేసిన జాతీయ లాడే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని, రాజ్యాంగ ఉల్లంఘన జరిగినప్పుడు హైకోర్టులు సుప్రీంకోర్టు సుప్రీంకోర్టు రక్షణగా ఉంటాయని తెలియజేశారు. భారత రాజ్యాంగం తల్లి వంటిదని ఎన్ని చట్టాలు వచ్చినా భారత రాజ్యాంగానికి లోబడి ఉండాలని అన్నారు. బిఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో ఎందరో మేధావులు ఒకే వేదికపై చేరి సమకూర్చిన రాజ్యాంగం భారత రాజ్యాంగం అని, ప్రపంచ దేశాలలో భారతదేశానికి ఒక గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగం ప్రకారం సంక్రమించిన హక్కులతో పాటు విధులను కూడా తెలుసుకోవడం జరగాలని అన్నారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించకుండా ఉండటం, జాతీయ పతాకాన్ని గౌరవించడం, తోటి మానవుల్ని సమానంగా చూడటం వంటి ప్రాథమిక విషయాలు అందరూ పాటించాలని అన్నారు. కృష్ణా జిల్లా పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ విశ్రాంత జిల్లా జడ్జి డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ముఖ్య అంశాలను తెలియజేశారు. ప్రజల యొక్క హక్కులను కాపాడడానికి బిఆర్ అంబేద్కర్ సారధ్యంలో1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం రూపొందించారని 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చిందని ఆయన తెలియజేశారు. న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రామకృష్ణయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం సంక్రమించిన హక్కులను ప్రజలకు నిరంతరం తెలియజేసే కార్యక్రమాల్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా జాతీయ లాడే నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి పద్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ప్రజలకు సంక్రమించిన ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ముఖ్య అంశాలను తెలియజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు తుంగలహరి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అమలు చేయడంలో న్యాయమూర్తులు న్యాయవాదులు కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. సీనియర్ న్యాయవాది బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను బాధ్యతలను విద్యాలయాల్లో విద్యార్థులకు తెలియపరచవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. భగవంతుడు తర్వాత న్యాయస్థానాలే ప్రజలకు రక్షగా ఉంటుందని న్యాయశాఖ పవిత్రతను కాపాడుటంలో రాజ్యాంగ పాత్ర కీలకమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సబ్ ఇన్స్పెక్టర్లు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లాలో ఎస్సైలుగా బాధ్యతలు స్వీకరించిన మోపిదేవి పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై.వీర వెంకట సత్యనారాయణ, బందరు తాలూకా పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి పద్మ బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ జాషువాని మర్యాదపూర్వకంగా కలిశారు. బాధ్యతలు స్వీకరించిన సిబ్బందిని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ నూతన ప్రదేశంలో బాధ్యతలను స్వీకరించి, శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి, నేర నియంత్రణకు తమదైన పాత్రను పోషిస్తూ, విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని తెలిపారు.

## జూనియర్ కాలేజీ లెక్చరర్‌కి ఎలక్ట్రిక్ బైక్ బహుమతి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం స్టార్ జూనియర్ కాలేజ్ లో మ్యాథ్స్ హెచ్ఓడిగా పనిచేస్తున్న మ్యాథ్స్ లెజెండ్ గా పిలవబడే గుత్తి రవి కుమార్‌కి, స్టార్ విద్యాసంస్థల ఫౌండర్ డైరెక్టర్ శ్రీరామ్, యాజమాన్యం గుత్తి రవి కుమార్ డెడికేషన్, కమిట్మెంట్ కు గుర్తించి ఒక ఎలక్ట్రిక్ బైక్ ను బహుమతి గా ఇచ్చారు. స్టార్ కాలేజీ ఎస్టాబ్లిష్మెంట్ నుండి కాలేజ్ కోసం అహర్నిశలు కష్టపడుతు జాతీయస్థాయి ర్యాంకులు (ఐఐటీ – జేఈఈ– మెయిన్స్ మాథ్స్ లో పర్సంటైల్ వంటివి) సాధింప చేయటంలో ఎంతో కృషి చేసిన తమ తోటి ఫ్యాకల్టీ మెంబర్ యొక్క వర్కు కమిట్మెంట్ గుర్తించి ఈ విధంగా సత్కరించటం పట్ల తోటి లెక్చరర్లు అందరూ ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.

## హిందూ ధర్మ పరిరక్షణ మనందరి బాధ్యత



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శైవ మహాపీఠం గౌరవాధ్యక్షులు, సింగరాజు గోవర్ధన్ అన్నారు. శనివారం మచిలీపట్నంలో చిత్రకళ శంషడ్ భవనంలో శైవ మహాపీఠం ఆధ్వర్యంలో ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ ఉమామహేశ్వర వ్రతాలు, ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించిన అనంతరం వివిధ రంగాలలో రాణించిన పలువురు ప్రముఖులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శైవ మహాపీఠం గౌరవ అధ్యక్షులు సింగరాజు గోవర్ధన్ మాట్లాడుతూ కార్తీక మాసం ఎంతో ప్రీతికరమని, కార్తీక మాసంలో శివ పూజలు చేసిన వారికి విశేష ఫలితం దక్కుతుందన్నారు. భోళా శంకరుడు భక్తవ శంకరుడు ఎంతో నిరాడంబరంగా భక్తులకు దర్శనం ఇస్తారు అన్నారు. శివానుగ్రహం కలిగేందుకు దానధర్మాలు చేయాలన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ మనందరి కర్తవ్యం అన్నారు. కార్తీక మాసానికి సమానమైన మాసమేది లేదు. మనస్సు లో భక్తి ఉంచుకుని శివుని ధ్యానిస్తూ చేసే అభిషేకంతో శివుడు ప్రీతి చెందుతాడు. శివాభిషేకం అన్ని దోషాలను పోగొట్టి సకల శుభాలను కలుగచేస్తుంది అన్నారు. విశిష్ట సేవలందిస్తున్న జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, ముదిగొండ ఫణి ధూర్జేటి, రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ బి సారంగపాణి, ప్రముఖ సైంటిస్ట్, డాక్టర్ ఎం.ఎల్ శాస్త్రిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకుడు, పి.వి.ఫణి కుమార్, శైవ మహాపీఠం అధ్యక్షుడు, మల్లంపల్లి నాగలింగ శాస్త్రి, ఉపాధ్యక్షుడు, ముదిగొండ శాస్త్రి, కార్యదర్శి, ఎం. రవికుమార్, డాక్టర్ కుప్ప రామ శాస్త్రి, డాక్టర్ సూర్య ప్రకాశరావు పాల్గొన్నారు.

## అవకతవకలను వెంటనే సరిదిద్దాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణాజిల్లాలో ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు ఓటర్ల జాబితాలోని చెల్లని ఇంటి నంబర్లు, నకిలీ ఓట్లు లాంటి అవకతవకలను వెంటనే సరిదిద్దాలని జిల్లా ఎన్నికల అధికారి, కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ని కోరుతూ మచిలీపట్నం నియోజకవర్గ శాసన సభ్యులు పేర్ని నాని వినతి పత్రాన్ని అందించారు.



## పార్వతి అమ్మవారికి కుంకుమ పూజలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పార్వతి అమ్మవారికి కుంకుమ పూజలకు భక్తులు పోటెత్తారు. మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో వేంచేసి ఉభయ ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలోని పార్వతి అమ్మవారికి కార్తీక మాస పూజల్లో భాగంగా శనివారం అమ్మవారికి ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో లక్ష కుంకుమ పూజా అర్చనలు నిర్వహించారు. ఇందులో భాగంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## జాతీయ పోటీలకు ఏపీఎస్ఆర్ విద్యార్థి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అండర్ 14 కబడ్డీలో రాష్ట్రస్థాయి పోటీలకు బి.ఎలీషా ఎంపిక అయ్యాడు. జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు పులిగడ్డ గురుకుల పాఠశాల విద్యర్థి ఎలీషా రాష్ట్ర స్థాయి అండర్ 14 కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి స్థాయి స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడని ప్రిన్సిపాల్ ఎస్.టి.పి కుమార్ శనివారం స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో తెలిపారు. ఈ నెల 18 నుండి 20 వ తేది వరకు అన్నమయ్య జిల్లాలోని చిట్వాలాలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 14 కబడ్డీ పోటీలలో పాల్గొని ఆటలో మంచి ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి అర్హత సాధించాడన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందనలు తెలియచేశారు.

## 30వ తేదిన రక్తదాన శిబిరం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఈ నెల 30 వ తేది గురువారం ఉదయం 9 గంటలకు రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మండల శాఖ చైర్మన్ వంగర శేషగిరి రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ వారి బంగారు పతాక గ్రహీత బొండాడ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డి.ఎం.డి బొండాడ రాఘవేంద్ర సహకారంతో తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో రక్తదాతలు, యువతి యువకులు, ఉద్యోగస్థులు, వ్యాపారస్థులు, రెడ్‌క్రాస్ సొసైటీ జీవిత కాల సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని వంగర కోరారు.

## సంస్థగతంగా పార్టీని ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్రరావు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం పంతం వెంకట గజేంద్రరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సంస్థగతంగా పార్టీ ప్రజల్లో తీసుకువెళ్లాలని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు కింద స్థాయి ప్రజలకు అందేదిశగా సమిష్టిగా పనిచేయాలన్నారు. రాబోయే 2024 ఎన్నికలలో పార్టీ పోలింగ్ బూత్ స్థాయిలో బలంగా ఉండే దిశగా మనమందరం సమిష్టిగా పని చేయాలని గజేంద్రరావు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ కబర్దిజిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల రాము అసెంబ్లీ కన్వీనర్ సోడిశెట్టి బాలాజీ, యువ మోర్చా అధ్యక్షులు ఎన్ రాము, చలమలచెట్టు రామకృష్ణ, వేముల పల్లి వెంకటరమణ, నల్లగోపుల అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం లాంటిది టీడీపీ జనసేన మేనిఫెస్టో



పెదన,మేజర్ న్యూస్ : టిడిపి జనసేన పార్టీల మేనిఫెస్టో పేదలకు వరం లాంటిదని నిరుపేదలను సూపర్ సిక్స్ పథకాలతో ధనికులను చేయటమే తెలుగుదేశం జనసేన పార్టీల మ్యానిఫెస్టో లక్ష్యమని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక 18వ వార్డు లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం పార్టీ నాయకులతో కలసి ఇంటింటా తిరుగుతూ బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా వేణు గోపాలరావు మాట్లాడుతూ బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నకు ప్రజల్లో విశేష స్పందన వస్తుందని అన్నారు. తెలుగుదేశం – జనసేన అధికారం లోకి రాగానే "ఆడబిడ్డనిధి" పేరుతో 19 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాలు గల మహిళలు ప్రతి ఇంటిలో ఎంత మంది ఉంటే అంత మందికి నెలకు 1500 ఇస్తామని, తల్లికి వందనం పథకం ద్వారా ఇంటిలో ఎంత మంది పిల్లలు చదువుకుంటే అంతమందికి సంవత్సరానికి 15, 000 ఇస్తామని తెలిపారు. అంతేగాక నిరుద్యోగ యువ తకు, ప్రతీ నెల యువ గళం పేరుతో నెలకు 3000 ఇస్తామని, మనకు అన్నం పెట్టె రైతుకు "అన్న దాత" పేరుతో సంవత్సరానికి 20,000 ఇస్తా మని, ప్రతీ ఇంటికి దీపం ప థకం ద్వారా అర్హులైన ప్రతీ ఇంటికి 3 గ్యాస్ సిలిండర్స్ ఉచితం గా ఇస్తా మని, మహిళల కు జిల్లా లో ఉచితం గా ఆర్టీసీ బస్ ప్రయాణసౌకర్యం కలి పిస్తామని వివరించి, మరిన్ని సంక్షేమ పథకాలు మళ్ళీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రకటిస్తారని ప్రజలకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి సేనా పతి అజయ్,రాష్ట్ర ఐటీడీపీ నాయకులు కొనకళ్ళ శివ శంకర్, చింతగుంట ఇశ్రాయెలు,జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే గన్నవరం అధ్యక్షుడు కలపాల కరుణాకర్ జన్మదిన వేడుకలు



గన్నవరం, నవంబర్ 25, మేజర్ న్యూస్ : గన్నవరం దళితవాడ అంబేద్కర్ భవనము లో విద్యార్థిని, విద్యార్థుల సమక్షంలో గన్నవరం ఏపియూ డబ్ల్యూ జె గన్నవరం అధ్యక్షుడు కలపాల కరుణాకర్ జన్మదిన వేడుకలు విద్యార్థిని, విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. దళితవాడ విద్యార్థులతో కేక్ కటింగ్ చేశారు. విద్యార్థులందరి కేక్, స్వీట్స్, తినుబండారాలు (చాక్లెట్స్) పెన్, పెన్సిల్స్, తదితర (కిట్) సామగ్రి ని విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కలపాల కరుణాకర్ మాట్లాడుతూ... జన్మదిన వేడుకలు దళితవాడ విద్యార్థులు సమక్షంలో జరుపుకోవడం ఆనందాయకం ఉందని, ప్రతి ఏడాది జన్మదిన వేడుకలు దళితవాడ విద్యార్థులతో జరుపుకుంటానని, విద్యార్థులకు ఏ అవసరం ఉన్న ఆర్థిక సహాయం చేస్తానని తెలిపారు.

## 27న కృష్ణవేణి సంగీత నిరాజనం



మొవ్వ మేజర్ న్యూస్: కేంద్ర టూరిజం శాఖ, సాంస్కృతిక శాఖ, జాతీయ నాటక అకాడమీ, రాష్ట్ర పర్యాటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 10 11 12 తేదీల్లో విజయవాడలో జరగనున్న కృష్ణవేణి సంగీత నీరాజనం మ్యూజిక్ ఫెస్టివల్ కార్యక్రమంలో భాగంగా ముందస్తుగా ఈనెల 27వ తేదీన మండల కేంద్రమైన మొవ్వ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయావరణంలో విద్వాన్ శ్రీ మల్లాది సూరిబాబు చే కర్ణాటక గాత్రకచేరి కార్యక్రమం నిర్వహించినట్లు తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ తెలిపారు. శనివారం తహసిల్దార్, రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో గాత్రకచేరి ఏర్పాట్లపై పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ శ్రీ కృష్ణవేణి సంగీత నీరాజనం మ్యూజిక్ ఫెస్టివల్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్లో బొబ్బిలి, రాజమహేంద్రవరం, లేపాక్షి, మొవ్వ, నెల్లూరు, కర్నూల్ వంటి విశిష్టమైన ప్రదేశాలను ప్రభుత్వం ఎంపిక చేసిందని తెలిపారు. ఈ నెల 27వ తేదీ సాయంత్రం 5గంటల నుంచి 6 గంటల 30 నిమిషాల వరకు కర్ణాటక గాత్రకచేరి నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ వీరాంజనేయ ప్రసాద్ తెలిపారు.

# మైనార్టీలను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం




నందిగామ, నవంబర్ 25, మేజర్ న్యూస్ : మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్య పథకానికి జగన్ రెడ్డి మంగళం పాడారని ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ కరిముల్లా శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం పాత్రికేయుల సమావేశం మాట్లాడుతూ మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో మైనార్టీ విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్య (విదేశీ విద్యా) పథకం ద్వారా చదువు కునేందుకు సాయం అందేదని, ఎంతోమంది పిల్లలు విదేశాలకు వెళ్లి చదువుకుంటున్నారని, దానికి అయ్యే ఖర్చు అప్పటి చంద్రబాబు ప్రభుత్వం భరించిందన్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పథకాన్ని నిర్వీర్యం చేసి, విదేశాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అందవలసిన సాయాన్ని అందించకుండా క్షోబకు గురి చేశాడు అన్నారు. అసలే వారంతా పేద మధ్య తరగతి విద్యార్థులని, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. చంద్రబాబు ఈ పథకాన్ని అమలు చేశారని కక్షతో జగన్ రెడ్డి అర్హులైన వారికి ఈ పథకం వర్తించిందో కాదు అనే నెపంతో విజిలెన్స్ విచారణ జరిపించడం మైనార్టీలను అవమానించడమే అన్నారు.తీరా చూస్తే 302 మందిలో 279 మంది అర్హులేనని జగన్ రెడ్డి ప్రభుత్వం 2020–2021లో ప్రకటించిందని, అప్పటి నుండి ఇప్పటిదాకా వారికి ఒక్క రూపాయి చెల్లించకుండా వారి పేదరికంతో జగన్ రెడ్డి ఆటలాడుతున్నాడు అన్నారు. వైసీపీ నాయకుల దళారుల అవతారం ఎత్తి విద్యార్థులకు సొమ్ము ఇప్పించాలంటే లంచాలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జగన్ రెడ్డి పార్టీకే దక్కిందని, యధా రాజా తథా ప్రజా అన్న చందంగా వైసీపీ నాయకులు ప్రవర్తిస్తున్నారు అన్నారు. విదేశాల్లో చదువుకుంటున్న విద్యార్థుల కుటుంబాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించారని, న్యాయస్థానం మూడు నెలల్లో నిధులు విడుదల చేయమని ఆదేశించినా ఇంతవరకు అతీగతీ లేదన్నారు. సైకో మనస్తత్వం కలిగిన జగన్ రెడ్డికి రాబోయే రోజుల్లో ముస్లిం మైనార్టీ సమాజం బుద్ధి చెప్పాలని, మన సమాజానికి ఎంతో మేలు చేసిన చంద్రబాబుకి మద్దతుగా నిలవాలని, తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే మనకు అందవలసిన సంక్షేమ పథకాలు అందుతాయి అని, కాబట్టి జగన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించే విధంగా ముస్లిం మైనార్టీ లందరూ పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం ఏ ఖాలిక్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ కరిముల్లా పాల్గొన్నారు.



## ప్రశాంతంగా పండగ జరుపుకోండి

మొవ్వ మేజర్ న్యూస్: ఈనెల 27వ తేదీన మం డల పరిధిలోని కోసూరు గ్రామంలో జరుగనున్న శ్రీ గంగానమ్మ అమ్మవారి పండుగ ప్రశాంతమైన వా తావరణంలో జరుపుకో వాలని కూచిపూడి ఎస్సై డి సందీప్ గ్రామ పెద్దలకు సూచించారు. శనివారం కోసూరు గ్రామంలో శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర పండుగ నిర్వహణపై గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించి శాంతిభద్రలపై చర్చించారు. ఈ సం దర్భంగా ఎస్సై సందీప్ మాట్లాడుతూ గ్రామంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించరాదని, డీజే లకు అనుమతి లేదని, బైకు సైలెన్సర్లు తీసి శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చ రించారు. సాంప్రదాయ బద్ధంగా అమ్మవారి జాతరను ప్రశాంతంగా జరు పుకోవాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించరాదని గ్రామ పెద్దలకు సూచించారు. సీసీ కెమెరాలు, వీడియోలతో అల్లరి మూకలు పై గట్టి నిఘా ఉంటుందని కులాలు, రాజకీయాలకు తావివ్వకుండా ప్రశాంతమైన వాతా వరణంలో శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర పండుగను జరుపుకోవాలని ఎస్సై సందీప్ గ్రామ పెద్దలకు సూచించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ సిహెచ్ నాగేశ్వర రాజు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 27,28 తేదీలో విజయవాడ జింఖాన గ్రౌండ్‌లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి



నందివాడ,మేజర్ న్యూస్: సిఐటియు అనుబంధం భవనం, ఇతర నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 27 28 విజయవాడ జింక నగర్ గ్రౌండ్లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కృష్ణాజిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం గుడివాడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గుడివాడ భవన నిర్మాణ కార్మిక సంఘ పట్టణ కార్యదర్శి రేపాని కొండ మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుని 12 14 మెమో తీసుకొచ్చి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుని నిలిపివేయడం జరిగిందన్నారు. కార్మికుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోర్డులను రద్దు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఇసుక, సిమెంట్ఐరన్ మొదలైన నిర్మాణ సామాగ్రి ధరలు తగ్గించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సంక్షేమ బోర్డు నిధులను వెంటనే జమ చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికునికి సొంత ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ లోన్లు ఇవ్వాలన్నారు. అర్హులైన భవన నిర్మాణ కార్మికులందరికీ వృద్ధాప్య,వితంతు వికలాంగ పెన్షన్ ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ భవన నిర్మాణ కార్మిక సంఘ పట్టణ అధ్యక్షులు దాసు శ్యాంప్రసాద్,మురాల కోటమ్మ,మూడెడ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా యన్‌టీటీయఫ్ క్రీడా పోటీలు



గన్నవరం, నవంబర్ 25, మేజర్ న్యూస్ : స్థానిక గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో యన్.టి.టి. యఫ్ క్రీడా పోటీలు శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మహీధర్ ఆధ్వర్యంలో పరిపాలనా దికారి పద్మజా కార్యక్రమం రూపొందించారు. పోటీలను గన్నవరం జడ్ పి టి సి సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పోటీలు నిర్వహించనపుడే గ్రామీణ ప్రాంతం లోని నిజమైన క్రీడా ప్రగతి వెలుగు లోకి వస్తుందని తెలిపారు. గన్నవరం నియోజక వర్గ క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు మాట్లాడుతూ పల్లెల్లో ఉన్న నైపుణ్యం గల సత్తా ఉన్న క్రీడాకారులను గుర్తించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టిందని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో విశిష్ట అతిథి జిల్లా ఉపాధి కల్పనాధికారి దేవరపల్లి విక్టర్ బాబు పాల్గొని మాట్లాడుతూ.. క్రమశిక్షణ కలిగిన విద్యార్థి దేశ నాయకుడవు తాడని అది ఒక్క క్రీడలలోనే సాధ్యమని తెలిపారు. తొ లుత క్రీడా జ్యోతి,ప్రార్ధన అనంతరం పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ చిప్పాడ చంద్ర శేఖరరావు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మదుపల్లి బాలకృష్ణ రావు, బాలుర ఉన్నత పాఠశాల పి. డి షేక్ మీరా సాహెబ్, యన్.టి.టి. యఫ్ సిబ్బంది పాల్గొన్నారు. 100మీటర్లు, 200మీటర్లు, 400మీటర్లు,800మీటర్లు పరుగు పందెం నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునేలా చూడండి

## క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయంతో పనిచేస్తూ తుది జాబితా ప్రచురణకు కృషిచేయాలి : జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)–2024లో భాగంగా జనవరి 5న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్న నేపథ్యంలో ఫామ్–6, 7, 8లను ప్రణాళికాయుతంగా పరిష్కరించాలని.. అదే విధంగా 2024, జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండనున్న వారందరూ కొత్తగా ఓటు పొందేందుకు వీలుగా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు. కలెక్టర్ డిల్లీరావు శనివారం కలెక్టరేట్ నుంచి ఎస్ఎస్ఆర్–2024 కార్యకలాపాలపై ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్వో), సహాయ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఏఈఆర్వో)లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఫామ్–6, 7, 8ల ప్రణాళికాయుత పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. 18–19 ఏళ్ల కేటగిరీకి సంబంధించి ఈ నెల 25 నాటికి 17,483 మంది నమోదు జరిగిందని.. అర్హులైన మిగిలిన వారికి కూడా అవగాహన కల్పించి, ఓటు నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. డిసెంబర్ 2, 3 తేదీలను ప్రత్యేక ప్రచార రోజులుగా గుర్తించి అర్హులైన వారు కొత్తగా ఓటు పొందేందుకు కూడా ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు నోడల్ అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహిస్తున్నందున ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాలను డిసెంబర్ 26 నాటికి పూర్తిస్థాయిలో పరిష్కరించి, ఆపై జనవరి 5న తుది ఓటర్ల జాబితా ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ అదితిసింగ్, డీఆర్వో ఎస్వీ నాగేశ్వరరావు, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్, ఈఆర్వోలు, ఎన్నికల సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా చేయాలని లక్ష్యం

### వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని కాజ గ్రామంలో ప్రారంభించిన జిల్లా కలెక్టర్

### పలు కేంద్ర పథకాల గురించిన అవగాహనకై స్టాల్స్ ఏర్పాటు



**మచిలీపట్నం/మొవ్వ, మేజర్‌న్యూస్ :** భారతదేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా చేయాలని, దేశంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక పథకాలు ప్రవేశపెట్టారని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు. గ్రామస్థాయిలో అర్హులందరికీ ఈ పథకాలు అందించాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం కింద శనివారం మొవ్వ మండలం కాజ గ్రామంలో పిఎన్ఆర్ జడ్పీ హైస్కూల్ ఆవరణలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొన్ని పథకాలు నేరుగా, మరికొన్ని పథకాలు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి అమలు చేస్తున్నాయని అన్నారు. ఈ విధంగా గ్రామీణ ప్రాంతాల్లో 17 పథకాలు, పట్టణ ప్రాంతాల్లో 17 పథకాలు కేంద్రం అమలు చేస్తున్నదని అన్నారు. ఈ పథకాల క్రింద ఎంతమంది లబ్ధి పొందారో పరిశీలించి, ఇంకా లబ్ధి పొందని వారికి అందించాలని, కేంద్ర పథకాల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని శనివారం నుండి జనవరి 26 వరకు నిర్వహిస్తున్నదని అన్నారు. రైతు భరోసా పథకం కింద 6 వేల రూపాయలు కేంద్రం లబ్ధిదారులకు అందిస్తున్నదని అన్నారు. ఈ పథకాలు అందని వారికి అందజేయడం, అభివృద్ధిలో భాగస్వాములు చేయడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ పథకాలు పొందని వారు వారి పేర్లు నమోదు చేసుకుని ప్రయోజనం పొందాలన్నారు. ప్రతి గ్రామంలో గ్రామసభల ద్వారా పథకాలు వాటి ప్రయోజనాలు ప్రజలందరికీ తెలియజేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్యానికి సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఇప్పటికే జిల్లాలో నిర్వహించుకున్నామని అన్నారు. వికసిత్ భారత్ సంకల్పయాత్ర శిబిరాలలో కూడా ఆరోగ్య పరీక్షలు చేయడం జరుగుతుందని, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే కేంద్ర పథకాల లబ్ధి పొందినవారు వారి అనుభవాలు ఇతరులతో పంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, రైతులు, వివిధ వర్గాల ప్రజలు ఎక్కువగా భాగస్వామ్యం కావాలన్నారు.

**లబ్ధిదారుల అభిప్రాయాలు**

పీఎం కిసాన్– రైతు భరోసా పథకం కింద లబ్దిపొందిన మంద రవి రెడ్డి, ఈశ్వరరెడ్డి లు తమ అనుభవాలు వివరిస్తూ పీఎం కిసాన్ క్రింద ఏడాదికి 6 వేల రూపాయలు మూడు విడతల్లో లబ్ది పొందామని, వ్యవసాయ సాగు ఖర్చులకు ఈ మొత్తం వినియోగించుకున్నట్లు, ప్రధాని నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు. సాయిల్ హెల్త్ కార్డు ద్వారా లబ్ధి పొందిన పేకేటి సీతారామరెడ్డి మాట్లాడుతూ మా పొలం మట్టి నమూనా పరీక్షలు చేసి ఏఏ ఎరువులు వాడాలి సూచనలు చేశారని ఆ విధంగా మేము మంచి దిగుబడులు సాధిస్తున్నామని తెలిపారు. కాజ గ్రామానికి చెందిన రైతు రామకృష్ణ మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నామని, రసాయన ఎరువులు వాడకుండా, జీవన సేంద్రియ ఎరువులు మాత్రమే వాడుతూ అధిక దిగుబడులు సాధిస్తున్నామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులు, ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ వివిధ స్టాల్స్ సందర్శించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం కింద ఉచిత వైద్య శిబిరం, ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి బిపి, షుగర్, హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు వంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ విభాగం జీవన ఎరువులు (బయో కల్చర్) ప్రదర్శన తో పాటు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించేందుకు బీజామృతంతో విత్తన శుద్ధి చేయడం, జీవన ఎరువుల వాడకం, వాటి తయారీకి కావలసిన పదార్థాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ పథకం ఉజ్వల గ్యాస్ కనెక్షన్ రిజిస్ట్రేషన్ కౌంటర్ ఏర్పాటు చేశారు. తొలుత వికసిక్ భారత్ సంక ల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా సభికులచే కలెక్టర్ సంకల్పం (ప్రతిజ్ఞ) చేయించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు వారి వారి శాఖల ద్వారా అమల వుతున్న కేంద్ర పథకాల గురించి వివరించారు. జడ్పీ సీఈవో జ్యోతి బసు, డిపిఓ నాగేశ్వర నాయక్, డిఆర్డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ఉద్దేశం వివరించారు. డి.ఎస్.ఓ పార్వతి మాట్లాడుతూ పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద జిల్లాలో కుటుంబంలో ఒక్కొక్క వ్యక్తికి 5 కేజీల బియ్యం చొప్పున 2020 నుండి ఉచితంగా అందజేస్తున్నట్లు, జిల్లాలో 1,50,000 మంది లబ్ధి పొందుతున్నారని, పీఎం ఉజ్వల యోజన పథకం కింద జిల్లాలో 3,350 మందికి గ్యాస్ కనెక్షన్లు అందించినట్లు తెలిపారు. డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జే. గీతా బాయి మాట్లా డుతూ జిల్లాలో ఆయుష్మాన్ భారత్ పథకం కింద 9 లక్షల పైగా ఆరోగ్య కార్డులు అందించినట్లు తెలిపారు. ఉయ్యూరు ఆర్డీవో రాజు, తాసిల్దారు ఆంజ నేయ ప్రసాద్, ఎంపీడీవో జి సుధా ప్రవీణ్ కార్యక్రమ ఏర్పాట్లు పర్యవేక్షించారు. రాణి రుద్రమదేవి, రాణి ఝాన్సీ లక్ష్మీబాయి ఏకపాత్రాభినయం ప్రదర్శించిన విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. గ్రామ సర్పంచ్ కొడాలి భవాని, ఉపసర్పంచ్ మంద శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీలు వెంకటలక్ష్మి, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికల అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలి : జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఎన్నికల జాబితా పరిశీలన నిమిత్తం భారత ఎన్నికల సంఘం నియమించిన ఎన్నికల పరిశీలకులు బి.శ్రీధర్ ఈ నెల 28వ తేదీన జిల్లాకు రానున్నారని, సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి. రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. 2024 సంవత్సరానికి సంబంధించిన జిల్లా ఓటర్ల జాబితా పరిశీలనపై ఎన్నికల పరిశీలకులు ఈ నెల 28న ఉదయం 11 గం.లకు కలెక్టరేట్లో జిల్లాలోని పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం కానున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈఆర్వోలు, ఏఈఆర్వోలు తదితర ఎన్నికల విభాగం అధికారులు పూర్తి సమాచారంతో ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు ప్రజలెవరైనా సరే ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితాపై వారి అభ్యంతరాలు, ఫిర్యాదులు, సలహాలు తెలియజేయాలని జిల్లా ఎన్నికల అధికారి కోరారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసురండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శనివారం ఉదయం మధురానగర్‌లో నగరపాలక సంస్థ అద్వర్యంలో జరుగుతున్న రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలించారు. మధురానగర్‌లో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. త్వరగా నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావలసిందిగా అధికారులకు ఆదేశాలు. 15 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ప్రాజెక్టు పనుల్లో, దాదాపు 6.5 కోట్లతో రేటైనింగ్ వాల్, కనెక్టింగ్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొంత వరుకు పూర్తి కాగా ఇంకా 8.5 కోట్ల తో మిగిలిన నిర్మాణ పనులు పూర్తి కావాల్సి ఉంది. కమిషనర్ ఆదేశాల నిమిత్తం గత మూడు నెలల నుండి పనులు వేగవంతం చేసారు త్వరలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రాకపోకులకు సులువుగా ఉండేటట్టుగా రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు పూర్తి చేయనున్నారు. తదుపరి, కమిషనర్ 26వ, 1వ డివిజన్, ఏలూరు రోడ్లో పారిశుధ్య నిర్వహణ పరిశీలించి ఫుట్పాత్లపై ఉన్న అనధికార ఆక్రమణలను తొలగించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సిల్టును ఎప్పటికప్పుడు శుభ్రంగా చేసేందుకు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని సానిటరీ ఇన్స్పెక్టర్లకు ఆదేశించారు. అక్కడున్న పారిశుద్ధ కార్మికులకు ఫుట్పాత్లు, రోడ్లు కచ్చితంగా శుభ్రంగా ఉండేలా చూడాలని హెచ్చరించారు.



# మహిళలు, బాలికలపై హింసలేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలి




**విజయవాడ, నవంబర్ 25 మేజర్ న్యూస్ :** రోజు రోజుకూ సమాజం లో మహిళలు, బాలికలపై పెరుగుతున్న దాడులు, హింసపై ప్రతి ఒక్కరిలోనూ అవగాహనను కల్పించడం ద్వారా వారు బయటకు వచ్చి తమకు జరిగిన అన్యాయం గురించి రిపోర్ట్ చేసేవిదంగా మహిళలు, బాలికలను చైతన్య పరచవలిసిన అవసరం మహిళా సంఘాలు, ప్రభుత్వం పై ఉందని అక్రమ రవాణా భాదిత మహిళల ఫోరం విముక్తి రాష్ట్ర అధ్యక్షురాలు ఏం.అపూర్వ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక దినం సందర్భంగా స్థానిక రాజరాజేశ్వరి పేటలో విముక్తి, హెల్ప్ సంస్థలు సంయుక్తంగా భాదిత మహిళలతో అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అపూర్వ మాట్లాడుతూ కాలం ఎంత మారుతున్నా స్త్రీ,పురుషుల మధ్య అసమానతలు కొనసాగుతునే ఉన్నాయి. ముక్యంగా అక్రమ రవాణా, వ్యాపార లైంగిక దోపిడీకి గురైన మహిళాపై హింస అనేది చాలా దారుణంగా జరుగుతూ ఉందని అన్నారు. మహిళలపై హింస అనేది మానవ హక్కుల ఉల్లంఘన క్రిందకే వస్తుంది అని అంటూ ఇది చట్టాల లో మహిళల పట్ల ఉన్న వివక్షకు ఉదాహరణ అని అన్నారు. విముక్తి రాష్ట్ర కార్యదర్శి పుష్పవతి మాట్లాడుతూ మహిళలపై హింస అనేది ప్రపంచ మహమ్మారిగా కొనసాగుతోందని, దీనికి నివారణ చర్యలు వెంటనే ప్రభుత్వాలు తీసుకోవలిసి ఉందని అన్నారు. అలాగే హింస లేని ప్రపంచాన్ని సృష్టించడం కూడా అంతే అవసరం. విముక్తి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బాజీవలి మాట్లాడు తూ కుటుంబ పరువు, ప్రతిష్టలు, సమాజంలో చిన్న చూపు చెడ్డ పేరు వస్తుందనే భయం తోను, తమ పిల్లల భవిష్యత్ లాంటివి అడ్డు వస్తాయని మహిళలు పిర్యాదు ఇవ్వడానికి ముందుకు రావడం లేదని అంటూ వీటిని లెక్కచేయకుండా మహిళలు ముందుకు అడుగు వేసినాడు మాత్రమే స్త్రీ తనకు జరిగిన అన్యాయానికి తగిన న్యాయం పొందగలుగుతుందిని, అలాగే అందుకు బాధ్యుడైన మగవాడికి తగిన శిక్షపడేలా చేయగలం అని అన్నారు. ఈ సమవేశంలో విముక్తి నాయకులూ రజని, మౌనిక లతో పాటు హెల్ప్ ప్రోగ్రాం మేనేజర్ వి.భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.




# ఫుట్ కోర్ట్ ఏర్పాటుకు మేము వ్యతిరేకం కాదు

**54 డివిజన్‌లో ఫుట్‌కోర్ట్ ఏర్పాటు విషయంలో పూర్తిస్థాయిలో వ్యతిరేకిస్తున్నాము**

**పీసీసీ ప్రధాన కార్యదర్శి షేక్ నాగూర్**



**విజయవాడ, మేజర్ న్యూస్ :** పశ్చిమ నియోజకవర్గం లో ఫుట్ కోర్ట్ ఏర్పాటుకు మేము వ్యతిరేకం కాదని, 54 డివిజన్ లో ఫుట్ కోర్ట్ ఏర్పాటు విషయంలో పూర్తిస్థాయిలో వ్యతిరేకిస్తున్నామని పీసీసీ ప్రధాన కార్యదర్శి షేక్ నాగూర్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పశ్చిమ ప్రజలు 42వ డివిజన్ లో ఫుట్ కోర్ట్ ల భావించిన ఫుట్ కోర్ట్ కు ఎందుకు తొలగించారు దానిమీద వెల్లంపల్లి శ్రీనివాసరావు నియోజకవర్గ ప్రజలకు వివరణ ఇవ్వగలరని కోరుకుంటున్నానన్నారు. వెల్లంపల్లికి మైనార్టీల మీద అధికప్రేమ వుంటే మొదట 54 డివిజన్ లో మొదటి విద్యాశాఖ మంత్రి అబుల్ కలామ్ శ్రుతివనం ఏర్పాటు చెయ్యాలని, మీ సామాజికవర్గానికి.. నియోజకవర్గానికి ఎంతో అభివృద్ధి చేసిన మాజీ మంత్రి ఎంకే.బేగ్ స్థూపం ఏర్పాటుకు కృషిచెయ్యాలన్నారు. వెల్లంపల్లి శ్రీనివాసరావు రాజకీయ ఎత్తులు అన్ని మైనార్టీలమీదే...వారి అభ్యున్నతికి మాత్రమే అని చిలక పలుకులు పలుకుతారన్నారు. వెల్లంపల్లి వచ్చిన తరువాత పశ్చిమలో ఆయన రాజకీయ చాతుర్యంతో అన్ని సామాజికవర్గాల మధ్య చిచ్చు రేపటమే లక్ష్యంగా ఆయన రాజకీయాల విజన్‌ను ఏర్పాటు చేసుకున్నారని, ఈ విషయం కార్పొరేటర్లతో సహా అందరికి తెలిసిందేన్నారు.

పశ్చిమ నియోజకవర్గం మీద చర్చకు కూర్చుందాం... సమయం తేదీ నిర్ణయించుకుని చెప్పాలని వెల్లంపల్లి శ్రీనివాసరావుకి షేక్ నాగూర్ సూచించారు. ముసాఫిర్ ఖానాను ప్రారంభం కాకుండా ఎన్నాళ్లు ఆపారో వెల్లంపల్లి నిజంగా చెప్పాలని, దాని నిధులు విషయంలో ఆయన ఏమేమి చేసావో తనకు తెలుసు..అందరికి తెలుసన్నారు. నాలుగు నర సంవత్సరాలలో చేసిన ఘనకార్యాలు చాలా వున్నాయని, తన సొంతపార్టీ కార్యకర్తల దగ్గరనుండి కార్పొరేటర్లవరకు టార్గెట్ చేసిన ఘనత వెల్లంపల్లికే దక్కుతుందన్నారు. వెల్లంపల్లి నీ స్కూల్ మూసేయ్.... దేశంలో రానున్నది కాంగ్రెస్ స్వర్ణయుగమని, పీసీసీ అధ్యక్షులు గిడుగురుద్రరాజు దృష్టికి పశ్చిమ నియోజకవర్గం సమస్యలను వివరిస్తానని, రానున్న రోజుల్లో ప్రజల పక్షాన విన్నూతమైన పోరాటాలు కాంగ్రెస్ పార్టీ చేస్తుంది అని షేక్ నాగూర్ పేర్కొనారు.

# అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి





**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** అందివచ్చిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు అన్నారు.శనివారం విజయవాడలోని ఐటిఐ ప్రాంగణంలో ఉన్న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయ అవరణలో స్కిల్ డెవలప్మెంట్ సంస్థ, ఉపాధి కల్పన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా నిరుద్యోగ యువతను ఉద్దేశించి విక్టర్ బాబు మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం అధ్వర్యంలో అనేక సంస్థలతో చర్చలు జరిపి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు విశేష కృషి చేస్తున్నాం అని తెలిపారు. కావున నిరుద్యోగ యువత ఇటువంటి జాబ్ మేళా లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదే విధంగా జిల్లా నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారి ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యాభ్యాసం పూర్తి చేసుకొని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు యువత ముందుకు రావాలన్నారు. ఇదే స్ఫూర్తితో కాలానికి అనుగుణంగా పోటీతత్వాన్ని పెంపొందించుకొని ఆయా రంగాల్లో స్థిరపడాలని, ఆసక్తి గల నిరుద్యోగ యువతకు ఉద్యోగం కల్పించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని భరోసా ఇచ్చారు.

అనంతరం ఉపాధి కల్పన ప్రాంతీయ అధికారి ఎం.రామోహన్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత కు ఉపాధి అవకాశాలను మెండుగా కల్పించేందుకు ఇటువంటి జాబ్ మేళా లు ఉపయోగకరంగా ఉంటాయి అని అన్నారు అంతేగాక యువత దురల వాట్లకు దూరంగా ఉండాలన్నారు.యువతను సన్మార్గంలో పయనింపజేసేం దుకు మరిన్ని జాబ్ మేళా కార్యక్రమాలను నిర్వహించాలని అయన కోరారు. ఈ జాబ్ మేళా లో 165 మంది అభ్యర్థులు పాల్గొన్నారని అందులో 36 మందిని ఇంటర్వ్యూ లు ద్వారా ఎంపిక చేసి వివిధ సంస్థల్లో ఉద్యోగాలు పొందిన వారికి యంగ్ ప్రొబేషన్ ఎన్.జయరాజు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ అధికారి మధు, ఉపాధి కార్యాలయ సిబ్బంది,చందన,మౌనిక, వివిధ సంస్థల ప్రతినిధులతో పాటు పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న చంద్ర కుటుంబానికి ఆర్థిక సహాయం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సిటి కేబుల్ రిపోర్టర్ కళ్ళేపల్లి చంద్ర కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్నారు. చల్లపల్లికి చెందిన చంద్ర ఆర్థిక ఇబ్బందులతో కుమారు హాస్టల్ ఫీజు కూడా కట్టలేని పరిస్థితిలో ఈ నెల 11న ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయంపై స్పందించిన దాతలు స్వచ్ఛందంగా ఆర్థిక సహాయం అందచేస్తున్నారు. అందులో భాగంగా శనివారం పంచాయితీ రాజ్ డి.ఇ బండారు వెంకటేశ్వరరావు జె.ఇలు నడకుదిటి వాసు దేవరావు, వి విజయ్ కుమార్‌లు కలిసి తన కార్యాలయంలో రూ.10వేలను ప్రెస్‌క్లబ్ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ దివి సారంగపాణి అయ్యంగార్‌లకు నగదు అందచేశారు. శారదా విద్యానికేతన్ యు.పి స్కూల్ కరస్పండెంట్ ఎన్.ఆర్.ఎస్.ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కళ్యాణి రూ.2వేలను సీనియర్ జర్నలిస్ట్ కోట సుబ్బారావుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో అలపర్తి గోపాలకృష్ణ, సింహాద్రి జయరామ్, చందు శ్రీనివాసరావు, ఇమ్మడిశెట్టి రామారావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్షణ పథకం అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** శాసనసభ్యులు పేర్ని నాని ఆదేశాల మేరకు పేర్ని కిట్టు నాయకత్వంలో శనివారం పెదపట్నం గ్రామ సచివాలయంలో సర్పంచ్ గడిదేసి అనూష అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనూష మాట్లాడుతూ వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్షా స్వామిత్ర పథకము ప్రతి గ్రామ పంచాయతీల స్వయం సమృద్ధి ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. గ్రామంలో గ్రామకంఠంలో గాని లేదా అనాధనంలో గాని ప్రభుత్వ భూములలో గాని మనం నివాసం ఉండే స్థలములకు ఏటువంటి చట్ట భద్రత కాగితాలు లేన ప్పటికిని పేద ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నివాసముం టున్న భూమికి చట్టబద్ధత కల్పించుటకు జగనన్న ప్రభుత్వం యాజమాన్య ఆస్తి ధ్రువపత్రం మంజూరు చేసి ఆ ఆస్తి పత్రమునకు చట్టబద్ధత కల్పిస్తుం దన్నా రు. దీని ద్వారా ప్రతి పేదవాడికి ఈ యాజమాన్య ఆస్తి దృవపత్రం ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సెక్రెటరీ మాట్లా డుతూ ఇప్పటికే రైతుల పొలాలకు డ్రోన్ సర్వే చేపడం జరిగిందని అలాగే పంచాయతీలో నివాసం ఉండి స్థలాలు కూడా త్వరలో డ్రోన్ సర్వే చేపట్టి జగనన్న ప్రభుత్వం నివాసం ఉంటున్న ఇళ్లకు యాజమాన్య ధ్రువ పత్రాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద లు వైఎస్ఆర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999